


# భస్మ బుధవారము

**మూలవాక్యము :** **లేవి 4:12** పాళెము వెలుపల, *బూడిదెను పారపోయు పవిత్ర స్థలమునకు* తీసికొనిపోయి అగ్నిలో కట్టెలమీద కాల్చివేయవలెను .*బూడిదె పారపోయు చోట దానిని కాల్చివేయవలెను.*

భస్మము అంటే బూడిద అని మనకందరికి తెలుసు కాని ప్రతి క్రైస్తవ విశ్వాసికి బూడిద కి చాల సంభందముంది. బూడిద మన జీవితములో ఒక భాగము ,అది ఒక దీనస్థితి ,దేవుడు అంగీకరించే స్థితి. అనేక మంది భక్తులు అనుభవించిన స్థితి . బూడిద కాల్చినప్పుడే వస్తుంది. మనము కూడా కాల్చబడినప్పుడే ఈ బూడిద అనుభవము లోనికి వెల్లగలము. బూడిద రెండు రకములు 2) అపవిత్రమైనది : మరియు అతడు వారు చేసిన ఆ దూడను తీసికొని అగ్నితో కాల్చి పొడిచేసి నీళ్లమీద చల్లి ఇశ్రాయేలీయులచేత దాని త్రాగించెను.

1) పవిత్రము : **బూడిద పవిత్రమైనది అని లేవి 4: 12 లో మనము గమనించవచ్చు .**
అపవిత్రమైన బూడిద అనగా లోకములో దేవునిని ఎరుగని ప్రజలు విభూది రూపాములో వాడుతున్నారు .

**మనము బూడిద వంటి వారము :**

ఆది 18:27 అందుకు అబ్రాహాము - ఇదిగో ధూళియు బూడిదెయునైన నేను ప్రభువుతో మాటలాడ తెగించు చున్నాను.

అబ్రహాము తనను తాను భూడిదతో పోల్చుకుంటున్నాడు. అబ్రహాము బూడిదే కాని పరిశుద్ధినితో సహవాసం చేసాడు.

- యెహోవా దేవుడు ఒక విగ్రహారాదికుడైన అబ్రహాము తో స్నేహం చేసారు
- అన్యులతో స్నేహం చేయవచ్చు కాని వారి క్రియలు నేర్చుకోకూడదు.
- ఇక్కడ బూడిద అంటే ఒక దీన స్థితికి సాదృశ్యము.

- అలాంటి దీన స్థితికి మనలని మనము తగ్గించుకోవాలి

మనం కూడా దేవునికి ఇచ్చే పాపపరిహారార్థబలిగా, సమాధాన బలిగా, దహనబలిగా మన శరీరాన్ని కాల్చుకుందాము. ఈ 40 దినములు ఉపవాసం అనే అగ్నితో మన శరీరాన్ని కాల్చుకుందాం.

యేసయ్య శరీరం కొట్టబడి, చీల్చబడి, మండుటెండలో కాల్చబడింది. అనగా మనం కూడా ఈ నలుబది దినములు లోకానికి దూరముగా, లోక ఆశలకు దూరముగా, దేవునికి దగ్గరగా, దేవుని ఆలయం లో గడుపుదాం.శరీర ఆశ, నేత్రాశ, జీవపుడంబము అనే వాటి నుంచి మనలను మనము దూరపరచుకొని కాల్చుకుందాం. పవిత్రమైన బూడిదగా మారుదాం.

రాజు ఆజ్ఞ మారాలంటే బూడిద లో కూర్చోవాలి: ఎస్తేరు 4:1 జరిగినదంతయు తెలియగానే మొర్దెకై తన బట్టలు చింపుకొని గోనెపట్టలు వేసికొని బూడిదె పోసికొని పట్టణము మధ్యకు బయలువెల్లి మహా శోకముతో రోదనము చేసి రాజు గుమ్మము ఎదుటికి వచ్చెనుబీ గోనె కట్టు కొనినవాడు రాజు గుమ్మమున ప్రవేశింపకూడదన్న ఆజ్ఞ కలదు.

బూడిదలో పశ్చాతాపము పడాలి :

యోబు 42:6 కావున **నన్ను నేను అసహ్యించుకొని**, ధూళిలోను బూడిదెలోను పశ్చాత్తాపపడుచున్నాను

**ఎవరెవరు బూడిద అనే దీన స్థితికి వెళ్ళారు ?**

యోనా 3: 5-8 నీనెవె పట్టణపువారు దేవునియందు విశ్వాసముంచి ఉపవాస దినము చాటించి, **ఘనులేమి అల్పులేమి అందరును** గోనె పట్ట కట్టుకొనిరి.

ఆ సంగతి నీనెవె **రాజు**నకు వినబడి నప్పుడు అతడును తన సింహాసనము మీదనుండి దిగి,తన

రాజవస్త్రములు తీసివేసి గోనెపట్ట కట్టుకొని **బూడిదెలో కూర్చుండెను**. మనుష్యులు ఏదియు పుచ్చుకొన కూడదు, **పశువులు** గాని **యెద్దులు**గాని **గొఱ్ఱలు**గాని

### నరులకు నిరీక్షణాధారము కలుగుటకు:

**విలాప 3:29** **నిరీక్షణాధారము కలుగునేమో** యని అతడు బూడిదెలో మూతి పెట్టుకొనవలెను.

### మీ శరీరములను దేవునికి సజీవ యాగముగా సమర్పించుకోవాలి

**రోమా 12:1,2** **కాబట్టి సహోదరులారా**, పరిశుద్ధమును **దేవునికి అనుకూలమునైన సజీవ యాగాముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని** దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకోనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.

మిరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకోనునట్లు **మీ మనస్సు మారి నూతనమగుతవలన రూపాంతరము పొందుడి .అనగా మన దేహముతో బలియాగము చేయాలి .ప్రతి అవయము ప్రార్ధన అనే బలిపీతము పైన కాల్చబడి బలహీనతలు పోగొట్టుకొని దేవునికి ఇంపైన సువాసనగ వుండాలి .**

**పైన చెప్పబడిన రీతిగా అబ్రహాము , యోబు ,మొర్ధకై , రాజులు , ఘనులు ,అల్పులు..................అందరు  వారిని వారు తగ్గించుకొని బూడిద అనే స్థితిలోనికి వెల్లి ఆశీర్వదింపబడ్డారు .**

**ఈ 40 రోజులు మనము కూడా విరుగగొట్టబడి  నలగకొట్టబడి , కాల్చబడి ,బూడిద అనుభవము లోనికి వెళ్లి దేవునికి అంగీకారమైన ఉపవాసము చేద్దాము.సజీవ యాగముగ దేవునికి మన శరీరాలను సమర్పించుకుందాము !! దిన దినము రూపాంతరమురము చెందుదాం.**